క్లుప్తంగా

నిర్మాణాలకు అప్రూవల్ తప్పనిసరి

సిద్దవటం : గ్రామ పంచాయతీ అప్రూవల్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు, లేఅవుట్లు గాని వేయకూడదని వైఎస్ఆర్ జిల్లా డీఎల్పీఓ మస్తాన్‌వలీ అన్నారు. మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను గురించి డిమాండ్ పుస్తకాల్లో సరిగా లేవని వాటి కంప్లయింట్ చేయాలని, దానిమీద విచారణ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీఓ పులిరామ్‌సింగ్, గ్రామ కార్యదర్శి లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కన్వీనర్‌గా పవన్



రామాపురం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగపు జిల్లా కన్వీనర్‌గా రామాపురానికి చెందిన ఆయిపూపురం పవన్ కుమార్‌రెడ్డిని నియమించినట్లు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన ఎంపీ మిథున్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

గెలుపోటములు సమానం

రామాపురం : క్రీడల్లో గెలుపోటములు సమానమని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సరస్వతి పల్లె గ్రామంలో సర్పంచ్ మునీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణప్ప విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రామాపురం : మండల పరిధిలోని కడప – చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లె వద్ద బుధవారం తెల్లవారుజామున పొగమంచు పొగమంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ఆర్టీసీ బస్సు (ఏపీ08 జెడ్ 0137) పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

సమయం పాటిస్తూ..

ఓబులవారిపల్లె : సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఎప్పటికప్పుడు రికార్డులు సిద్ధంగా ఉంచాలని డీఎల్‌డీఓ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొర్లకుంట సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం వారు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీటీఎస్ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ఆదేశాల మేర ఎంపీటీసీ రోజాకుమార్‌రెడ్డి చేయిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.

14న నందలూరులో ముగ్గుల పోటీలు

నందలూరు(రాజంపేట) : నాగిరెడ్డిపల్లె ఆర్యన్ పంచాయతీ పరిధిలో ఈనెల 14న మేటి పౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సాయంత్రం 4గంటలకు మ్యాజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ పోటీలు ఉంటాయన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొనదలచిన వారు 9704369090, 9989049438, 9398666890, 9959565648 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

సంబేపల్లె : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో మండలంలోని శెట్టిపల్లె పంచాయతీ సబ్‌సెంటర్‌లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. దేవపట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రాధ 126 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది కరిముల్లా, సచివాలయ ఉద్యోగులు, 104 స్టాఫ్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలు మృతి



లీలావతమ్మ (ఫైల్)

వీరబల్లి: మండల పరిధిలోని మాదిరెడ్డిగారి పల్లె గ్రామానికి చెందిన లీలావతమ్మ (70) అనే వృద్ధురాలు చెరువులో పడి మృతి చెందింది. ఎస్‌ఐ రహమతుల్లా కథనం మేరకు లీలావతమ్మ మంగళవారం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా పోలీసులు గ్రామంలో విచారించారు. బుధవారం గ్రామ సమీపంలో ఉన్న చెరువుగట్టు పైన ఆమె చెప్పులు కనిపించడంతో పోలీసు సిబ్బంది చెరువులోకి వెళ్లి గాలించగా మృతదేహం బయటపడింది. అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై చెరువులో పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా..

- ఘనంగా పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు వేడుకలు
- రంగవల్లులను చక్కగాదిద్దిన మహిళలు, విద్యార్థులు
- భోగి మంటల చుట్టూ నృత్యం చేసిన విద్యార్థులు



పుల్లంపేట: అనంతంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో గాలిపటాలను ఎగరవేస్తున్న చిన్నారులు



ఒంటిమిట్ట: ముగ్గుల పోటీల్లో రంగ వల్లులు వేస్తున్న మహిళలు



లక్కిరెడ్డిపల్లి: ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి మంటలు వేసిన విద్యార్థులు



రాయచోటి అర్బన్: విజేతలకు బహుమతులను అందజేస్తున్న మేజిస్ట్రేట్ శారద

రైల్వేకోడూరు అర్బన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని డాల్ఫిన్‌విజడ్ స్కూల్, సిల్వర్‌బెల్స్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ప్రత్యేక పూజలు చేయించి భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను జరిపారు. విద్యార్థులు పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా వేషాలు కట్టారు. వాయిద్యాల చప్పుళ్లు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏపీటీఎస్‌లో..

రాజంపేట : ఏపీటీఎస్‌లో బుధవారం అట్టహాసంగా సంక్రాంతి రంగవల్లి పోటీలు నిర్వహించారు. ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. క్రీడలు పోటీలు నిర్వహించారు. ఈతరహా విభాగంలో విద్యార్థినులు పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దారు. అలాగే ట్రెజర్ హంట్ రంగోలి, ఫోక్ సాంగ్స్, ఫోక్ డ్యాన్స్, మ్యూజికల్ చైర్స్, స్లైస్ రేస్, కైట్ ఫ్లైయింగ్, రోలర్ పుల్లర్, మెహందీ, ట్రెడిషనల్ వేర్ కాంపిటీషన్, ట్రెడిషనల్ ఫుడ్ కుకింగ్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. అలాగే అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలోనూ విద్యార్థినులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.స్వర్ణలత, హెచ్‌ఓడీ పద్మలలిత తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను ప్రారంభించిన జెడ్పీటీసీ

నందలూరు(రాజంపేట) : అక్షర గొబ్బిళ్ల హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచినవారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు జీవీసుబ్బారెడ్డి, మిరియాల సురేఖతోపాటు నాయకులు పాల్గొన్నారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాయచోటి కాటిమాయకుంట జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. విద్యార్థులు పాత కర్రలు, పాత వస్తువులతో భోగిమంటలు వేసి గొబ్బిళ్లు పెట్టారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, గొబ్బిళ్లు ఆడారు.

పట్టణంలోని నారాయణ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి భోగి మంటలు వేశారు. అనంతరం చిన్నారుల తలపై భోగి పండ్లు, పూలు వేసి దీవించారు.

సిద్దవటంలో..

సిద్దవటం : మండలంలోని మాధవరం–1 గ్రామంలోని హ్యాపీకిడ్స్ హైస్కూల్‌లో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ శంకరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భగవంతుడు ఒక్కోదని అన్ని మతాల కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం వారు విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటరమణ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలతోపాటు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి మొదటి పండుగ సంక్రాంతి అని మకర సంక్రమణం వలన వచ్చే సంక్రాంతిని మకర సంక్రాంతి అంటారని రైతన్న కష్ట ఫలితంగా ధాన్యరాశి ఇంటికి చేరే పండుగ అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లులు, భోగిమంటలు వేశారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అందమైన రంగవల్లులు వేశారు. భోగిమంటలు వేసి చుట్టూ ఆడారు.

సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగమే పండుగలు

రాయచోటి అర్బన్ : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని రాయచోటి అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ శారద తెలిపారు. ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆమె బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా వైద్యులు బయారెడ్డి, సంగమ్మ, రమాదేవి, కోటారెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హరినాథరెడ్డి, అధ్యక్షుడు షేక్ మహమ్మద్, ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర, కోశాధికారి రత్నమాలారాజితోపాటు క్లబ్‌సభ్యులు పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట రూరల్ : ఆంధ్రులకు పెద్ద పండుగైన సంక్రాంతిని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారులు ధరించిన సంప్రదాయ వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాలల ఆవరణలో వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. భోగి మంటలు వేసి విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం గొబ్బెమ్మలతో మట్టి ప్రతిమను ఏర్పాటు చేసి సంప్రదాయంగా గొబ్బెమ్మ పాటలను పాడుతూ ఆనందించారు. అనంతరం రేగిపండ్లతో చిన్నారులకు ఉపాధ్యాయులు భోగి స్నానం చేశారు.

రామాపురంలో..

రామాపురం : మండలంలోని నీలకంఠ్రావుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు)లో ఉదయం నుంచి రంగురంగుల ముగ్గులు, సంక్రాంతి పండుగ సందర్భంగా గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి భోగి మంటను ఏర్పాటు చేశారు.



రైల్వేకోడూరు అర్బన్: భోగి మంటల చుట్టూ కోలాటం ఆడుతున్న విద్యార్థులు



చిట్వేలి: ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

చిట్వేలిలో..

చిట్వేలి : మండల కేంద్రంలోని శ్రీ సాయి వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. బుధవారం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు భోగిమంటలు వేసి ముగ్గులతో అలంకరించారు. విద్యార్థులతో కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు గొబ్బెమ్మ ప్రతిమలను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : మండలంలోని శ్రీ రిషీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులను ధరించి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా ముగ్గులు, భోగి మంటలు, బొమ్మల కొలువుతో కార్యక్రమాలు నిర్వహించారు. మన సాంప్రదాయాలు, సంస్కృతిని పండుగల గురించి విద్యార్థులకు తెలియజేయడం కోసమే సంక్రాంతి పండుగ నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో..

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం, భోగి మంటల కోలాటం, సంక్రాంతి నాటికలు, నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రేఖ విద్యార్థులకు సంక్రాంతి విశిష్టత గురించి వివరించారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో బుధవారం రాచగుడిపల్లి మాజీ ఎంపీటీసీ జయరామయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రామరాజు ద్రయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున మహిళలు పోటీలో పాల్గొన్నారు. ఒంటిమిట్టకు చెందిన కె.వరలక్ష్మి అనే మహిళకు మొదటి బహుమతి, రాచగుడిపల్లికి చెందిన ఈ. శైలజకు రెండవ బహుమతి, ఎం.ప్రసన్న మూడవ బహుమతి పొందారు.

కట్టపై రహదారి అభివృద్ధికి చర్యలు

నందలూరు(రాజంపేట) : రాయలు కాలంనాటి నందలూరు కన్యకల చెరువు కట్టపై రహదారి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం అధికారులు, పార్టీ నాయకులు, మత్స్యకారులతో కలిసి కన్యకల్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కట్టపై పేదలు చాలాకాలంగా నివసిస్తున్నారన్నారు. వారందరికీ మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి వేళలో చీకట్లో ఉన్నారు, హైవే నుంచి వీధిలైట్ల సౌకర్యం కల్పించాలని ఈఓఆర్డీ ప్రసాద్‌కు సూచించారు. జాతీయ రహదారిపై కన్యకల చెరువు వద్ద ఉన్న కల్వర్టు రహదారి, నాగిరెడ్డిపల్లె వాసులకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ఉంటుందన్నారు. రూ.5 లక్షలతో వేయనున్న రోడ్డుకు ప్రధాన కాలువ ప్రవాహకరణ మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. మత్స్యకారులు చేపలు పట్టి విక్రయించుకునే వీలుగా గదులు నిర్మించుకుంటారన్నారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు కలీం, మండల కో–ఆప్షన్ సభ్యుడు ... నాగిరెడ్డిపల్లె అర్బన్ సర్పంచి జంబుసూర్యనారాయణ, మండల కో–ఆప్షన్ సభ్యుడు కలీం, మండల విజిలెన్స్‌మానిటరింగ్‌కమిటీ సభ్యుడు పెనుబాలగాంగ సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి ఎస్సీఎస్టీ సుబ్బయ్య, ... మునీంద్ర, ... జగన్‌, నిమ్మాకాయల కృష్ణారెడ్డి, మైనారిటీ నాయకుడు మహాబూబ్‌, సుబ్బరాయుడు, జేవీ తదితరులు పాల్గొన్నారు.



చెరువు వద్ద కట్టను పరిశీలిస్తున్న ఎంపీపీ మేడా

వడ్డే ఓబన్న పోరాట యోధుడు

రాయచోటి అర్బన్ : బ్రిటీషువారిపై గెరిల్లా పోరు సలిపిన గొప్ప పోరాట యోధుడు వడ్డే ఓబన్న అని వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం, పెమ్మాడపల్లె సర్పంచ్ పి.వాసులు పేర్కొన్నారు. బుధవారం జాతీయ రహదారిపై గున్నికుంట్ల క్రాస్ రోడ్డులో వారు ఓబన్న 216వ జయంతి వేడుకలు నిర్వహించారు. బ్రిటీషువారిపై తిరుగుబాటును ప్రకటించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన అనుచరుడైన ఓబన్న బ్రిటీషువారి విధించే శిస్తులకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం కొనసాగించారన్నారు. రాయచోటిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వడ్డెర విద్యావంతుల వేదిక నేతలు నాగముని, నాగార్జున, రాంప్రసాద్, బత్తుల రఘుపతి, రేవణ రమణ, బీజేపీ నేత ఎస్.శివప్రసాద్, రజకసంఘ నేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో..

రైల్వేకోడూరు : బ్రిటిష్ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి వడ్డే ఓబన్న అని వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బైపాస్‌లో ఉన్న వినాయకుడి దేవాలయం వద్ద వడ్డే ఓబన్న 216వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని తెలిపారు. తెల్లదొరల ఆజ్ఞను వెన్నుచూపకుండా తిరుగుబాటు చేసిన ధీశాలి అని పేర్కొన్నారు. రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడి భుజంగా ఆయన ఉండేవారని పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో బత్తల సుబ్రమణ్యం, బత్తుల విజయ్‌కుమార్, చేమల సిద్దేశ్వర, జయకర్, కోటగొండ్ల గోపి, లక్ష్మయ్య, క్రిష్ణయ్య, రాజ్యలక్ష్మి, క్రిష్ణ, వెంకటేష్, మల్లికార్జున పాల్గొన్నారు.



రైల్వేకోడూరు: కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, వడ్డెర సంఘం నాయకులు

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

గాలివీడు : విద్యారంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంపీపీ జిల్లా సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, నాయకులతో కలిసి నాడు–నేడు ఫేస్–2 కింద రూ.1.20 కోట్ల పనులకు భూమిపూజ చేశారు. పాఠశాలలో 11 అదనపు గదులను నిర్మించనున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో గాలివీడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరతామన్నారు. దిశా చట్టంతోనే మహిళలకు, పిల్లలకు భద్రత కలుగుతుందన్నారు. నూతన విద్యా విధానం తీసుకురావడంతో పాటు విద్యార్థులకు అన్ని వసతులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

అధిక చార్జీలు వసూలు చేయరాదు

రాజంపేట : దూర ప్రాంత ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయరాదని రాజంపేట ఎంవీఐ బి.వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం ఎంవీఐ కార్యాలయంలో ప్రైవేటు బస్సు ఆపరేటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట, రైల్వేకోడూరు నుంచి బెంగళూరు, కడప, హైదరాబాదు ప్రాంతాలకు నడిచే బస్సుల్లో ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. జిల్లా డీటీసీ సీతారామిరెడ్డి ఆదేశాల మేరకు ప్రైవేటు బస్సు ఆపరేటర్లకు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేశామన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా రాకపోకలు సాగించేవారి సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. అధిక చార్జీలపై ప్రయాణికులు ఫిర్యాదులు చేయాలనుకుంటే 9154294548 నెంబరులో సంప్రదించాలన్నారు.

సంక్షేమం సంపూర్ణం.. ఆదరణ అపూర్వం

కోనంపేటలో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి: సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : జగనన్న ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామంలోని కొత్తపల్లిపల్లె, నిన్వ పల్లె, కొండవాండ్లపల్లె, కోనంపేట వాండ్లపల్లె, ఎర్రప్పగారిపల్లె, కాలాడి వాండ్లపల్లెలో నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లను వివరిస్తూ, ప్రజా సమస్యలపై శ్రీకాంత్‌రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారన్నారు. వృద్ధుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. సీఎం జగనన్న పాలన ఆదర్శంగా, పారదర్శకంగా సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలో సిఫార్సు ఉంటేనే పింఛన్ అందేదని ప్రస్తుత ప్రభుత్వం అర్హత ఉంటే చాలు పథకాలు అందిస్తున్నామన్నారు. పథకాలు అందరికీ అందిస్తుండడంతో ప్రజలు ఎంతో ఆదరణ లభిస్తోందన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజా సమస్యలు పరిష్కారమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యలపై ఆయన ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కె.వడ్డిపల్లెలో కల్వర్టు ఏర్పాటు చేయాలని స్వామిని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువు మండలంలో తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎర్రప్పగారి పల్లెలో నూతన బోరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎర్రప్పగారిపల్లెకు చెందిన నలుగురు రైతుల భూముల్లో వెళ్ళిన కాలువకు భూ పరిహారం అందించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సంబంధిత పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిని రెడ్డయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ కర్ణప్ప విశ్వనాథరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, తహసీల్దార్ నాగ ప్రసన్నలక్ష్మి, ఎంపీడీఓ వెంకటరమణారెడ్డి, ఏపీఎస్‌డీసీఎల్ ఏఈ కిషోర్, మాజీ సర్పంచ్ కొండ ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగముని రెడ్డి, బలరాం రెడ్డి, గడేంద్రారెడ్డి, అంబాబత్తిని రమేష్, అలీ బాషు, రఘురెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రామాపురం : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు కొండంత బలాన్ని చేకూరుస్తుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని సుద్దమళ్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లెలో కల్యాణపునిదెడ్డమ్మకు చెందిన దంతాలు సాదిక్కమ్మకు రూ.2.70లక్షలు, నీలకంఠ్రావుపేటకు చెందిన రెడ్డిహేమంత్‌కు రూ.1.50లక్షలు విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాబు, సర్పంచ్ లు ఆయూబ్, వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, శ్రీను, రఫీ, సహదేవ్‌రెడ్డి, ఖలీల్, జాఫర్, కృష్ణయ్య, జనార్ధన్‌రెడ్డి, రెడ్డయ్య, సుబ్బారెడ్డి, విజయభాస్కర్, జనార్ధన్, శివశంకర్, చలపతి, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ సర్పంచ్ చిన్న వెంగలరెడ్డి

పెనగలూరు : యువత క్రీడల్లో రాణించాలని పెనగలూరు వైస్ సర్పంచ్ దేవూరు చిన్నవెంగలరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెనగలూరు జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి రూ.1 లక్షలు ప్రైజ్‌మనీని ప్రకటించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వాలీబాల్, ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించి మొదటి జట్టుకు రూ. 15 వేలు, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 10 వేలు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5 వేలు చొప్పున అందజేస్తామన్నారు. అలాగే కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

రామాపురం : మండల పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు అంగన్‌వాడీ టీచర్లు, నాలుగు ఆయాల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలిరెడ్డిగారిపల్లె ఓసీ, నరస్తుది పల్లె దళితవాడ ఎస్సీ, సూర్యనారాయణపురం బీసీ–ఏ, ఎర్రిరెడ్డిగారిపల్లె ఓసీ కేటగిరీలో అంగన్‌వాడీ టీచర్లు ఖాళీలు ఉన్నాయని, గువ్వలచెరువు బీసీ–ఈ, కసిరెడ్డిగారిపల్లె ఓసీ, కొత్తరోడ్డు నారాయణపురం ఎస్సీ, నల్లగుట్టపల్లె బీసీ కాలనీ బీసీ–ఏ కేటగిరీలో అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు తమ ధృవపత్రాలను 13 తేదీ సాయంత్రంలోపు లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్ట్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

సచివాలయంలో 'స్పందన' తప్పనిసరి

రామాపురం : ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పక నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి హైదర్ వలీ అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలచెరువు, గోపగుడిపల్లె, కల్పనాయునిచెరువు, నీలకంఠ్రావుపేట గ్రామాల్లోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను, గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలి, పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు సహకరించాలని సిబ్బందిని కాళావనవ్వమని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయంలో వని దినాలలో అన్ని శాఖల కార్యదర్శులు సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు స్పందనను విధిగా నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు నాగముని, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించండి



డీఆర్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న భరత్

ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల్లోని రైల్వే సమస్యలను పరిష్కరించాలని బుధవారం గుంతకల్లు డీఆర్‌ఎం కార్యాలయంలో డీయూఆర్‌సీసీ సభ్యుడు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి గుంతకల్లు డీఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే సమస్యలపై చర్చించారు. అనంతరం తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓబులవారిపల్లె రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెంటనే చేయించాలని, కళాశాల విద్యార్థులు, గ్రామాల ప్రజలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైల్వేకోడూరు, రాజంపేట రైల్వే స్టేషన్‌లలో హరిప్రియ ఎక్స్‌ప్రెస్, ఎంజీఆర్ చెన్నై – ముంబై ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ కల్పించాలని, అలాగే ఓబులవారిపల్లె, పుల్లంపేట రైల్వే స్టేషన్‌లలో తిరుమల ఎక్స్‌ప్రెస్, గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ కల్పించాలని, అలాగే రెడ్డిపల్లె రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటీ, అరక్కోణం ప్యాసింజర్ రైళ్లకు స్టాపింగ్ కల్పించాలని కోరారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పండించిన పంటలను రైళ్ల ద్వారా రవాణా చేసేందుకు పార్సిల్ కార్యాలయాన్ని రైల్వేకోడూరు రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు డీఆర్‌ఎం వెంకటరమణారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు భరత్ తెలియజేశారు.

పారిశుధ్య కార్మికులను ఆదుకున్న ఉప సర్పంచ్

చిట్వేలి : కొన్ని నెలలుగా జీతాలందని పారిశుధ్య కార్మికులకు తన సొంత నిధుల నుంచి చిట్వేలి ఉపసర్పంచ్ సి.ఉమామహేశ్వరరెడ్డి ఒక నెల జీతం ఇచ్చి ఆదుకున్నారు. చిట్వేలి గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రలుగా పనిచేస్తున్న 7 మంది పారిశుధ్య కార్మికులకు గత కొన్ని నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వారి అవస్థలను గుర్తించిన ఆయన సంక్రాంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు రూ. 42 వేలను అందించి ఆదుకున్నారు.



క్లాప్ మిత్రలకు జీతం అందిస్తున్న వైస్ సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి